కథ

పాతబస్తి నాకు కలీజా. చార్మినారు, గోలుకొండ నాకు రెండు చేతులు. నేను హైదరాబాదును. రెండు ఖజూర పండ్లతో రోజా విడిచిన. మక్కామశీదుల మగరిబ్ నమాజు చదువుకున్న. పిస్తాహౌజ్‌ల రంజాన్ హలీమ్ తిన్న.

అటూ ఇటూ కొంచెం సేపు షికారు చేసిన. మదీన హోటల్ల మటన్ బిరాయానీ తిన్న. అలీదబ్బాల జర్దాపాన్ వేసుకున్న. ఇషానమాజ్‌దాకా కామ్‌దామ్ కుచ్ నయి. కాలీపీలీ కూర్చునే బదులు, మూసీ తీరపు రంజాన్ను చూస్కుంట తిరుగుత.

***

నాకైతే ఇసాబే లేదు. కమ్ సే కమ్ నాలుగు వందల రంజాన్లు చూసుంట. పాతబస్తిల ఈద్ సంబరం చూడాల్సిందే. జరూర్ దేఖనే కాచీజ్ వో. సున్నం వేసి తెల్లంగా మెరుస్తున్న మశీదులు... ఆకుపచ్చ పెయింటుంగులేసి దర్పంగా కన్పిస్తున్న దర్గాలు... రంగు రంగుల కరంటు బుగ్గల అలంకరణ. ఈద్ మాహోల్లుండే బస్తీల్ని చూడాల. గల్లీగల్లీని చూడాల. కొన్ని హోటల్లయితే కళకళ లాడుతుంటయి. షాం, నయాగరా, ఎక్బాల్, మదీన, అల్‌హమ్‌దురిల్లాహి, ఒక్కటని గాదు ఎన్నో. చార్మినార్‌ను రంజాన్ రాత్రుల్ల చూడాల- రంగీన్ రంగీన్ కరంటు బుగ్గల్లోని సజావట్ చేసుంటది.

పున్నమి, నీలాకాశం, పచ్చగడ్డి రంగుల్తో నిండిపోయుండే మీనార్లు- ఆ వెలుతురు కిటికీలు- జమీన్ లోపట్నుంచి

మొలకెత్తి, ఎదిగి, అలా అలా ఎత్తుగ పొడుగ్గ నిల్చుండిపోయిన భూమ్మీది రంగీల నా చార్మినార్. మొత్తంగా ధగధగ వెలిగిపోతున్న పాతబస్తి. షేర్‌షాయరీలు విని విని, ముషాయిరాలు చూసీ చూసీ, మెహఫిల్లలో కూర్చుని కూర్చుని నాకూ కొద్దిగా కవిత్వమబ్బినట్టే ఉంది కదూ-

***

# మూసీ తీరాన రంజాన్

బా రహమతుల్లా



రంజాన్ మాసపు నెలవంక చూసాకే ఉపవాసాలు షురూ. తిరిగి నెలాఖర్న నెలవంక కన్పించాకే ఉపవాసాలు ఖతమ్. చాంద్ కన్పించిన మరుక్షణం నుంచే ఈద్‌మాహోల్ అగుపిస్తుంటది. చాంద్ కమిటీ ఎలాన్ చేస్తది. భై... మని సైరనూ మోగిద్ది. దూసరే దిన్ 'సైరీ కరో... ఉటో' అని ఫకీర్ల కంజర్లు మోగుతుంటయి. ఖవ్వాలీలు విన్పిస్తుంటయి. రోజాలు షురూ అవుతాయి. సూరజ్ రాక మునుపే సహార్, డూబ్‌నే కే బాద్ ఇఫ్తార్. అప్పట్నించి పాతబస్తీకు అదో దునియా. మహా సంబరం. యే సబ్ ఏక్ రంజాన్ సే తీస్ రంజాన్ తక్ చాలూ. ఈసారికైతే రోజాలు సల్ల సల్లంగైతే ఉండవు. అట్లని వేడి వేడిగానూ ఉండవు. కాలం గంత గరిమిగానూ లేదు. గంత సల్లదనంగానూ లేదు. ఈసారి ఉపవాసాలు గరమ్‌గరమ్ థండే థండే జరుగుతుండొచ్చు. సహార్ సమయం ఉదయం నాలుగు నలభైకుంటుంది. ఇఫ్తార్ సాయంత్రం ఆరు నలభై కుంటుంది. బోలేతో చౌదా గంటే. అంటే పగలు మొత్తం రోజాలు. తినేది లేదు. తాగేది లేదు. ఉమ్మి సైతం మింగేది లేదు. ఒక్క దినమూ రెండు దినాలూ కాదు. మహీనే భర్ కి రోజా. హర్ గునోం కి సాల్ భర్ కి సబక్. పాతకాలంల ఇంకా ఎంతో నియత్తుతోని రోజాలుందురు. గరీబీ ఎక్కువున్నా ప్యార్ మహబ్బత్తులూ ఎక్కువుండేవి. భయం భక్తులూ జ్యాదానే. హోటల్లకు పరదాలు కట్టేది. తినేవి, తినేవాళ్ళు రోజ్‌దార్లకు కన్పించకుంట చూసేది. ఇప్పుడు గరీబీ అంతగా లేకున్నా

ఇన్సానైతే ఎదగల. ఖుదా అంటే యకీన్ తక్కువైంది. మనుషులంటే భరోసా లేకుండా పోయింది. దేనికీ వకత్ భీ లేదు. తాకత్ భీ లేదు. ఒకటే భాగంభాగి. యే రోజే, యే రసమ్ రివాజా, యే ఈద్ చాందా మొత్తమంతా ఖతమ్ అయిపోతున్నయ్ బే చెయినీ, పరేశానీ మిగిలిపోతున్నయ్. దుష్మనాగి, బే సబర్ పెరిగిపోతున్నయ్.



***

రంజాన్ల పాతబస్తి మొత్తం ఉపాసముంటది. ఇంట్ల ఉండే మొత్తం మంది రోజాలుంటరు. నే చూస్తనే ఉంట. ఏ ఖజూర్‌తోనో రోజాలిడుస్తరు. మగరిబ్ నమాజ్ చదువుకుంటరు. అప్పుడు ఏ రోటీ సబ్జినో, బిరియానో తింటరు. పాతబస్తీ యన్లు భోజనప్రియులు. పక్వాన్ మంచిగ చేసుకుంటరు. దినామూ మాంసం తింటరు. అన్ని ఆకుకూరల్లో మాంసం కల్పుతరు. రంజాన్ల ఇంకెన్నో రకాలొండుకుంటరు. తిన్నంక మశీదు చేర్తరు. ఇషానమాజ్ కే సాత్ సాత్ తరావినమాజులూ చదువుతారు. తరావినమాజులంటే ఖురాను వినటం. రోజుకింత ఈ నెల మొత్తంల మొత్తం ఖురాన్ ఖతమ్ అవుద్ది. హాఫీజే ఖురాన్ చూడకుంట మూజబాన్ మొత్తం ఖురాన్ విన్పిస్తడు. మశీదులన్నీ రాత్రుల్లు సందడి సందడిగుంటయి. తరావి, మనస్సునే కాక శరీరాన్నీ ఎంతో ఆరోగ్యంగా ఉంచుతుంది.

ఈ పండక్కు పిల్లలు రంజాన్ చంద్రుల్లా వెలుగుతుంటరు. కొత్తబట్టలొస్తయ్. ఈదీ లిస్తరు. మసీదులల్ల దోస్తుల్తోని తిరుగొచ్చు. రకరకాల వంటకాలు తింటరు. నమాజులు నేరుస్తరు. రోజారఖయి రసమా జరుగుతయి. రంజాన్ మొత్తం ఖుషీనే. జవాన్ పోరగాండ్లకూ అంతే. నమాజులు చదువనోల్లూ రోజాలుంటరు. అదో పాజిటివ్ ఫీలింగు. హరాం పనుల్తో పెరిగిపోయిన బేచెయినీ కి బ్రేక్. అదో భరోసాను పెంచే సాధనకు అనువైన సమయం. క్రమశిక్షణ నేర్వటానికి, దేనికైనా నిరీక్షణ చేయటానికి రోజా మంచి కసరత్తు. ఇంట్ల మొత్తాన్ని ఇసాబ్‌లోకి తీసుకోవల్ల. హర్ ఏక్ ఆదమీ కో ఢై కిలో గేం. ఒక్క మనిషికి రెండున్నర కిలోల గోధుమలు ఖైరాత్ చేయాల. లేదంటే అంత ఖరీదు కట్టి అన్ని డబ్బులు గరీబోల్లకు ఫిత్రాదానం చెయ్యాల. అట్లనే జకాత్‌పైసలూ రెండున్నర శాతం ఇసాబ్ చేసి గరీబులకు ఖైరాత్ చెయ్యాల. మన సేవింగ్స్ మీద లెక్క చెయ్యాల. ఈ ఫిత్రా పైసల్తోని, ఈ జకాత్ పైసల్తోని ఈద్ అందరికందరు చేసుకోగల్గుతారు. గరీబ్, అమీర్ సబ్ లోగ్ ఈద్ మనాన. హుజూర్‌కా, ఖుదాకా యహీ హుకుమ్ హై. నేనైతే ఈ ఖైరాత్‌లను చూసినప్పుడల్లా ఖుష్ ఖుష్ అయిపోత. నన్ను నేనే మరచిపోతుంట. నేనే ఈద్ చేసుకుంటున్నట్లు గొడ్తది. ఖైరాత్ కే కపడే పంచుతున్నప్పుడు కూడ ఖుషీ అనిపిస్తది. నేనే కొత్తబట్టలు తొడుక్కుంటున్నట్లుంటది. ఈద్ రంజాన్ యైసి వైసి నయి హోతీ. బడీ కరామత్ వాలీ ఈద్. నేక్ పని ఏదన్నా ఒక్కటి చెయ్యి. నేకియోం పే నేకియాలు మన పేరు మీద ఆసిలవుతాయి. సత్తర్ (70) గునోంకి సవాబ్ దొరుకుద్ది. ఒక్క మనిషికి అన్నం పెడితే సత్తర్ ఇన్సానోంకు పెట్టినట్లు. ఒక్క లాల్చీ పైజామా కైరాత్ చేస్తే సత్తర్ లోగోంకు బట్టలు దానం చేసినట్లు. ఏక్ నమాజ్ సత్తర్ నమాజ్ కి బరాబర్. సేట్లు కొంతమంది షాదీ ఖానాలు కిరాయికి తీసుకుని మరీ బట్టలు పంచుతరు. బట్టల్తో పాటు డబ్బులూ ఇస్తారు. పండగ చివరి దినాల్లో ఈ హడావిడి మరీ ఎక్కువ. జన్నత్ ఆసిల్ కరనే, యే రంజాన్ బరాబర్ మహీనా.

***

తింటే హలీమ్ తినాలి, చూస్తే రంజాన్ దక్కన్ చూడాలి. మొత్తం దునియాకే ఇక్కడి హలీమ్ మసూర్. జమానాల మదీన హోటల్ హలీమ్‌కు బడే గిరాకుండేది. యాద్‌కొస్తేనే నోరూరేది. జనం లైన్ల నిలబడి తీసుకునేది. సాయంత్రమైతనే క్యూ కట్టేది. రంజాన్ మాసం మొత్తం హలీముల ప్రపంచమే. గల్లీ గల్లీకి నలు చతురస్రపు అరుగుపొయ్యిలుంటయి.

తింటే హలీమ్ తినాలి, చూస్తే రంజాన్ దక్కన్ చూడాలి. మొత్తం దునియాకే ఇక్కడి హలీమ్ మసూర్. జమానాల మదీన హోటల్ హలీమ్‌కు బడే గిరాకుండేది. యాద్‌కొస్తేనే నోరూరేది. జనం లైన్ల నిలబడి తీసుకునేది. సాయంత్రమైతనే క్యూ కట్టేది. రంజాన్ మాసం మొత్తం హలీముల ప్రపంచమే. గల్లీ గల్లీకి నలు చతురస్రపు అరుగుపొయ్యిలుంటయి.

సరిగ్గా మధ్యన రాగిడెగిసుంటది. అరుగు మొత్తాన్ని ఎర్రని బట్టతోని చుట్టుంటది. డెగిసలో ఆరేడు గంటలు మాంసాన్ని గోధుమల్ని ఉడికించి ఉడికించి తయారుచేస్తరు. వేడి వేడి హలీమ్ పొగలు కక్కుకుంట జర్రున కడుపులోకి జారిపోయే జావలాగుంటది. మంచి గొండిన సంకటి తిన్నట్లుంటది. నవ్వు మొఖంతోని అసలు సిసలు దక్కన్ ముసల్మానులా ఒకాయన బాసింపట్టు వేసుకుని కూచునుంటాడు. చేతిలో గరిటె ఉంటది. నెత్తిన తెల్లని టోపీ ఉంటది. ఒంటిమీద తెల్లని కమీజ్ కుర్తా ఉంటయి. పాన్ తిని పెదాలు ఎర్రగుంటయి గుప్పు గుప్పుమని సెంటువాసనొస్తుంటది. అతనిచుట్టూ తినే బర్తన్‌లు, వేయించిన ఉల్లిపాయ ముక్కలు, ఉడకబెట్టిన గుడ్లు, పుదీన, కొత్తిమీర, నిమ్మకాయముక్కలు అమర్చుంటాయి. ఇఫ్తార్‌కొరకు రోజ్‌దార్లే కాదు, ముసల్మానులే కాదు, మొత్తమంతా హైదరాబాదీలు ఎదురు చూస్తుంటరు. హలీమ్‌కు మతం లేదు. రుచికి ద్వేషం లేదు. సబ్ లోగ్ భాయీ భాయీ. ఇస్లాం మనకిచ్చిన ఇరానొంటకం హలీమ్.



రంజాన్ల ఒంటె కూరను తినే రివాజుంది. పాతబస్తీల ప్రదర్శనగా వాటిని తిప్పుతుంటరు. మోకాళ్ళకు గుంగుర్లు కట్టి, మెడలో హారం ఏస్తారు. నడుస్తుంటే గల్... గల్ మంటుంటది. పొట్టకు అటూ ఇటూ ఒంటెమాంసం దొరికే పతా వేలాడదీస్తారు. పిల్లలు ఒంటెనకాల తిరుక్కుంటూ తిరుక్కుంటూ ఆడుకుంటారు.

***

షాపింగు చూడాల. అర్ బాప్‌రే. నయాఫూల్ సే చార్మినార్ తక్ ఏక్ మేళా. మదీన బిల్డింగ్, పత్తర్‌గట్టి, పటేల్ మార్కెట్, లాడ్‌బజార్ లోగోంసే భర్ జాతా. ఇసుకేస్తే రాలదు.అడుగు తీస్తే అడుగేయలేం. బురఖాలు... దందాల్ చేసే పిలగాండ్లు... ఓహ్... ఎటు చూడు జనం.... జాతర...జాతర...దిన్ లేదు రాత్రి లేదు. పరదాలు, పక్కబట్టలు, చెప్పులు, పిన్నులు మొత్తమన్ని కొత్తవే కొనుక్కుంటరు. మళ్ళీ ఇంకోసారి సంసారం షురూ చేస్తున్నట్లే. చుడీబజారైతే వంద పున్నమి చందమామలు కలగలిసినట్లుంటది. తెల్లటి ఎలుగులో నల్లటి బురఖాల్లో ఎర్రని గాజుల్తో లాడ్‌బజార్ లార్డ్‌లాగుంటది. ముస్లిమోల్లే కాదు సూదరోల్లుకొంటరు. నెలంతా నయా మాల్ సస్తా మాల్.

ఇఫ్తార్‌కు చూడాల. మక్కామశీదు కా అంగన్‌పురా లోగోంసే భర్ జాతా. పిల్లలు, పెద్దలు, అమ్మలు, నాన్నలు, నమాజీలు, రోజ్‌దార్లు, దుకానపోల్లు...

అరెరె... అదొక మహా అద్భుత దృశ్యచిత్రం. చూస్తెచాలు కడుపు నిండిపోద్ది.

ఆ చుట్టుపక్కల గల్లీలల్ల పొడుగాటి టేబుల్లేసుంటాయి దహీబడేలు, మిర్చిబజ్జీలు, ఖజూర్‌లు, రకరకాల పండ్లముక్కలు అమర్చుంటాయి. రోజాలిడిపించేదానికి ఎవరెవరో పోటీలు పడి మరీ ఇంతెజామ్ చేస్తుంటరు.

పేదోల్లు, ఫకీరోల్లు కడుపునిండా తినే పండగ. ఒంటినిండా కొత్త బట్టలు సంపాయించుకునే పండగ.

ఉపవాసులంటే సూదరోల్లకు ఎంతో భక్తి, పవిత్రం.

వాళ్ళ ముందేమీ తినరు. తాగరు. తిండి ముచ్చట్లు మాట్లాడరు. చాయ్ భీ తాగరు. బీడీ సిగరెట్లు ముట్టించరు. దిల్ దుకాయించకుంట మాట్లాడతరు. గప్లత్‌ల ఏదన్నా మాట జారినా చెంపలేసుకుంటరు. హమార షహర్ మహాన్.

***

నేను చెప్తున్నదంతా గుజిరీహుయీ జమానా కాదు. వర్తమానమే. అయినా భయం భయం. గతం అయిపోతుందేమోనని అనుమానం. ఈ మాత్రం నియత్ భీ భవిష్యత్తుల లేకుంట పోయిద్దేమోనని దిగులు. పోతూ ఉందని కూడ అనిపిస్తుంటది. ఎలాంటి హైదరాబాద్ ఇలా మిగిలిపోయిందనే నిరుత్సాహం. ఎలాంటి హైదరాబాదును చూడాల్సి వస్తుందోననే జంకు. పిల్లల్ని రాత్రుల్లు బయటకు పంపాలంటేనే భయపడుతున్నరు. మశీదుకు పంపాలన్నా ఉలిక్కిపడుతున్నరు. నీలాకాశం నల్లగా మారిపోతున్నట్లుంది. చాంద్ సితారే లేని చీకటి ఆస్మాన్ కన్పిస్తున్నది. మనస్సులు బిక్కు బిక్కుమని మూలుగుతున్నాయి. చుట్టూ మనుషులున్నారనే భరోసా పోయి, భయం వేస్తున్నది. భీతి లేని రాత్రుల్లు ఉంటంలేదు. జగనేకి రాత్రుల్లప్పుడూ ఇండ్లకు పోవాలనే తొందరే ఏదో జరుగుతున్నట్లు లోపలంతా చెద. ఎక్కడో భయానకం జరిపోయినట్లు డర్ డర్. ఇక్కడ జరగబోతున్నట్లు పీడకల. ఎవరో మన సర్వనాశనానికి కుట్ర చేస్తున్నట్లు భావన.

***

'యా మేరే పర్వర్దిగార్... తలొంచి సలాం చేస్తున్న. చేతులెత్తి దువా చేస్తున్న. మేరీ ఆబాది దిన బ దిన్ పెరిగిపోతున్నది. లోగ్ గరీబీ సే గుట్ గుట్ కే మరతే హై. పేట్ భర్ కా ఖానా నయి... రత్తి భర్ కా జాగా నయి... దవాఖానా కే లియే పైసే నయి... టీక్ పడాయి నయి... బాంబ్ ధమాకాలు ఎక్కువైనయి. జిందగోం కా భరోసా నయి. అసహనం, ద్వేషం పెరిగిపోయినయి. హమారి పరేసానియోంకో దూర్ కర్... హమారి రక్షా కర్... సారీ బురాయియోంసే బచాకే రఖ్. హమ్ కో శాంతి దే... సారీ ఖుషియా దే... హమారి యే దువా ఖుబూల్ ఫర్మా... ఆమీన్...' •

## రచయితలకు సూచనలు!

* మీ రచనలను కాగితాలకు ఒకవైపున మాత్రమే రాయాలి.
* జిరాక్స్ కాపీలను పరిశీలనకు స్వీకరించలేం.
* మీ రచనతోపాటు పూర్తి అడ్రసు రాయాలి. పిన్‌కోడ్ నెంబరు తప్పనిసరిగా ఉండాలి.
* అనువాద రచనలకి మూల రచయిత అనుమతి పత్రం జతచేయాలి.
* మీ రచన ఇదివరకు ఎప్పుడూ, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదన్న హామీపత్రం జతపరచాలి.
* ప్రచురించని రచనల్ని తిరిగి పొందాలనుకునేవారు తగినంత పోస్టేజీ స్టాంపులు అంటించిన సెల్ఫ్ అడ్రసు కవరు విధిగా జతపరచాలి.
* రచనల ప్రచురణకు సంబంధించి ఫోన్‌లో ఎలాంటి సంప్రదింపులకు తావులేదు.
* ఆరోగ్యకరమయిన హాస్య, వ్యంగ్య రచనలకి ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది.

మీ రచనలు పంపించవలసిన చిరునామా:

**ఆదివారం వార్త,**
ఎడిటర్
'వార్త' తెలుగు దినపత్రిక,
లోయర్ ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- **500 080**